


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 01 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## పారిశ్రామికవేత్తలను

# ప్రోత్సహించండి

జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

24 ఎస్సీ,ఎస్టీ ట్రాన్స్పోర్ట్ వాహనాలకు రూ. 2.75 కోట్ల మేర రాయితీలు మంజూరు

పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ 67.62 లక్షల మేర రాయితీలు మంజూరు

ఉద్యం రిజిస్ట్రేషన్ లపై అవగాహన వర్క్ షాప్‌లు

పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన పూర్తిచేయండి



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27, 2024- 29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 24 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 2.75 కోట్లు రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.67.62 లక్షల మేర రాయితీల ..మిగతా 2పేజీలో

## మాజీ ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** నవంబర్ 1, 2 తేదీలలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు కడప నగర పర్యటన నేపథ్యంలో ఎర్రముక్కపల్లి లోని సి.పి బ్రౌన్ భాష పరిశోధన కేంద్రం వద్ద శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పర్యటించారు. అక్కడ చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రత ఏర్పాటలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, నగరం లోని సి.ఐ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

## సామాన్యులపై భారం లేకుండా చూడాలి

8లో

## పటేల్ సంకల్పాన్ని యువత

# స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్.పి. 'రన్ ఫర్ యూనిటీ' పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ.భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఏక్తా దివస్ ..మిగతా 2పేజీలో

## పరవళ్లు తొకుతున్న

# పెన్నా

### ఎగువ ప్రాంతాల్లో వర్షాలతో నదిలో ఉధృత ప్రవాహం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు సమీపంలోని పెన్నా నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలు, అలాగే అక్కడి నుంచి విడుదలైన నీటి కారణంగా నదిలో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది.దీంతో చెన్నూరు మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.పెన్నా నదిలో నీటి మట్టం పెరుగుతున్నందున ప్రజలు ఎవరూ నది పరిసర ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన వ్యక్తులు పెన్నా పరిసర ప్రాంతాల్లో ఉంటే, వెంటనే సమాచారం అందించాలని ఎవరూ నదికి సమీపంగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలిని సూచించారు.

## భరత జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి!




## డిసెంబర్ లోపు స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు

2 పేజీలో

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసాన్ని పరిశీలించిన పురాతన శాఖ అధికారులు



## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)



మంజూరు ఆమోదం తెలిపారు.

**ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 అవగాహన వర్క్ షాపులు..**

ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో పారిశ్రామిక రంగం వైపు అవగాహన నిమిత్తం ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్లపై 14 వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాసమూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నారావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పీడి రాజ్యలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ పోలీసుల ఆధ్వర్యంలో 3కే రన్ కార్యక్రమం

**బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, రూరల్ సీఐ క్రిష్టయ్య..**

**3కే రన్ విజేతలకు బహుమతులు ప్రధానం..**



**బద్వేల్, మేజర్న్యూస్:** బద్వేల్ పట్టణ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా జిల్లా ఎస్పీ నిచ్చి కేత్ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక వీరారెడ్డి కాలేజీ సముదాయముల నుంచి బైపాస్ కొరకు 3కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప రూరల్ సీఐ కిష్టయ్య ఆధ్వర్యంలో కార్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరామ్ రెడ్డి రూరల్ ఎస్సై పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భముగా అర్బన్ సీఐ లింగప్ప మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా అదే విధంగా అమరవీరుల వారోత్సవాల భాగంగా త్రీ కే ర న్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దుర్గ మిలిటరీ అకాడమీకి చెందిన విద్యార్థులు అదేవిధంగా వీరారెడ్డి విద్యాసంస్థలు ,రాచపూడి నాగభూషణం విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ స్టేషన్ల ఎస్ఐలు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూదరులపై పోలీసుల దాడి

**ఆరుగురు పట్టుబడి - రూ12,600 నగదు స్వాధీనం.**

**వల్లూరు మేజర్న్యూస్:** మండల పరిధిలోని తోలగంగానపల్లి గ్రామ శివారులలో శుక్రవారం పోలీసులు జూదరులపై దాడి నిర్వహించారు, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న పోలీసు సిబ్బందితో కలిసి జూదమాడుతున్న ఆరుగురిని పట్టుకొని, వారి వద్ద నుంచి రూ.12,600 నగదును స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా ఎస్సై పెద్ద ఓబన్న మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలో అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, జూదం, మట్కా, గ్యాంబ్లింగ్ వంటి అక్రమాలకు మండలంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండదని హెచ్చరించారు, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..

# డిసెంబర్ లోపు స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్న్యూస్:** జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ మొదటి వారం నాటికి అన్ని మండలాలలో అందుబాటు లోకి వచ్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్ నందు సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా స్మార్ట్ కిచెన్లు అన్ని మండలాల్లో ఏర్పాటుకు సంబంధించి 33 స్మార్ట్ కిచెన్ ల ఏర్పాటు లో 23 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత ఆర్డీఓలను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందిస్తున్న పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు పాఠశాలలోనే డొక్కా



సీతమ్మ మధ్యాహ్న పథకం ద్వారా అందించే భోజనాన్ని తింటున్నదీ, లేనిది అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల కొనుగోలు సంబంధిత అంశాల పై డిఆర్డిఏ అధికారులు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దీన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పటేల్ సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రన్ కార్యక్రమాన్ని నిర్వహించుకునే నేపథ్యం వివరించారు. చాలా పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. పటేల్ హెూం మంత్రి స్థానంలో బాగా కృషి చేశారన్నారు. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన దేశంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచేలా కలిసికట్టుగా పాటు పడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వతంత్రంగా (హైదరాబాద్, జునాగడ్) ఉన్న సంస్థానాలన్నింటిని దేశంలో విలీనం చేసి సుస్థిరమైన దేశంగా తయారు చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కీలక పాత్ర వహించారన్నారు. పటేల్ పలు ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. భారత దేశ హెూంశాఖ మంత్రిగాను, ఉప ప్రధాని భాద్యతలు నిర్వహించారన్నారు. పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1991లో భారత రత్న బిరుదు ఇచ్చి సత్కరించారన్నారు. ప్రస్తుత భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచంలోనే అతి ఎత్తైన (గుజరాత్లోని నర్మద తీరంలో 183 మీటర్ల ఎత్తులో) పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. భారత దేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ యొక్క జన్మదినోత్సవం, రాష్ట్రీయ ఏక్తా దివస్ సంధర్బంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏక్తా దివస్ సంధర్బంగా ప్రజలందరికి జిల్లా పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పటేల్ సందేశాన్నిస్ఫూర్తిగా



తీసుకుని ప్రజలు పాటించాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సంధర్భంగా పాటిస్తున్న " ఏక్తా దివస్"ను పురస్కరించుకుని ఉదయం జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన పరుగును జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఎస్.పి బంగ్లా, రాజారెడ్డి వీధి మీదుగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య గారు, ఎస్.బి డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వరరావు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీమ్, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, నగరంలోని సి.ఐలు, ఎస్.ఐ లు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి విక్రయ మోసానికి నాకు ఎలాంటి సంబంధం లేదు

**అనవసర ఆరోపణలు - ఏటువంటి విచారణకైనా సిద్ధం**

**భారతి సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజర్ భార్గవ్ రెడ్డి**




**కడప మేజర్న్యూస్ :** భూమి విక్రయ మోసానికి సంబంధించిన ఆరోపణలను ఖండించిన భారతి సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజర్ భార్గవ్ రెడ్డి, ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ లేని భూమికి అడ్వాన్స్కి నాకు ఎటువంటి సంబంధం లేదు అని చెప్పారు, కమలాపురం నియోజకవర్గంలోని చింతకొమ్మదిన్నె మండలంలో నాకు తెలిసిన వారూ భూమి ఆన్లైన్లో ఎక్కలేదని కొంతమంది నన్ను సంప్రదించగా, నేను కేవలం రెవెన్యూ అధికారికి ఫోన్ చేసి సమాచారం అడిగినంత మాత్రాన దానిలో నాపాత్ర ఉన్నట్లు, నాపై కేసు పెట్టిన మహబూబ్ ఖాన్ ఎవరో కూడా నాకు తెలీదు, మీడియా ద్వారా తెలిసింది తప్ప, వ్యక్తిగతంగా నాకు ఆయనతో ఎలాంటి పరిచయం లేదున్నారు, పోలీసులకు ఫోన్ ద్వారా పూర్తి వివరాలు అందజేశానని చెప్పారు, నేను భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని, నాపై అనవసర ఆరోపణలు చేయడం బాధాకరం అని పేర్కొన్నారు, ఏ విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని, విచారణకు పిలిస్తే పోలీసులకు సహకరిస్తానని భార్గవ్ రెడ్డి వెల్లడించారు..

## ఖాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం




**ఖాజీపేట మేజర్న్యూస్:** కుల, మత, వర్గ,బేధాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని ఖాజీపేట సీఐ వంశీధర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఖాజీపేట లో గురువారం నాడు ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులతో3కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాజీపేట సిఐ వంశీధర్ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవంను ఘనంగా నిర్వహించామన్నారు. దేశాన్ని ఒకటిగా చేసి ఏకతాటిపై నడిపించిన మహనీయుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఆయన సంకల్పాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని దేశ సమైక్యతకు సమగ్రతకు కషి చేయాలని అంతర్గత భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జాతీయ ఐక్యతలో భాగ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసుల రెడ్డి,రమణ, శివ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### ఎస్.ఐ. వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరికి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని దువ్వూరు ఎస్.ఐ. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా దువ్వూరు పోలీసు సిబ్బంది యువతతో కలిసి రన్ ఫర్ యూనిటీని ఎస్.ఐ. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని, వ్యక్తిగత అభిప్రాయులకన్నా దేశ సమైక్యత స్థిరత్వమే తనకు ముఖ్యమని ఆయన ఆచరణ చూపించారని ఎస్ఐ పేర్కొన్నారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు వెన్నుముక లాంటి అఖిల భారత సివిల్ సర్వీస్కు సర్దార్ వల్లభాయ్ పటేల్ రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. పటేల్ గొప్ప పరిష్కార కర్త ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైని ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,ఏ ఎస్.ఐ. సుబ్బయ్య, పోలీసు సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పట్ల గురుకుల పాఠశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న గురుకుల పాఠశాలలో శుక్రవారం ఎస్సై అనిల్ కుమార్ మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు మరియు టీచర్స్ కలిసి మరియు టీచర్స్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్ ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల రూలర్ ఎన్.వి. రమణ ఆదేశాల మేరకు జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకుంటారు. ఈ రోజును సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటున్నామన్నారు. అలాగే భారతదేశం యొక్క ఏకీకరణకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి ప్రతిజ్ఞ చేస్తారు. జాతీయ సమైక్యతా దినోత్సవం జాతీయ సమైక్యతను ప్రోత్సహిస్తుంది. అలాగే ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' అనే స్ఫూర్తిని ఈ రోజు గుర్తు చేస్తుంది. ప్రతి పౌరుడు దేశం యొక్క సమగ్రతను కాపాడటానికి తన వంతు కృషి చేయాలని ఈ దినోత్సవం గుర్తు చేస్తుంది. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యతలేని విత్తనాలను రైతు సేవా కేంద్రానికి అప్పగించండి

### వాటి స్థానంలో మంచివిత్తనాలను సరఫరా చేస్తాం
### జే.డి.ఏ. చంద్ర నాయక్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు సెనగ విత్తనాల కోసం నమోదు చేసుకోవటం జరిగిందని, ఈ విధంగా 10 రైతు సేవా కేంద్రాలలో ఈ ప్రక్రియ జరిగిందని, మండలం మొత్తం మీద 1247 క్వింటాళ్లు కొరకు రైతులు నమోదు చేసుకోవడం జరిగిందని ఇందులో భాగంగా 554.4 క్వింటాళ్లు ఇప్పటివరకు సరఫరా చేశామని, ఇందులో పెండ్లిమర్రి రంపతాడు రైతు సేవ కేంద్రాలలో ఇచ్చిన విత్తనాలు నాణ్యత సరిగా లేవని రైతులు మా దృష్టికి తీసుకువచ్చారని నిన్నటి శుక్రవారం నాడు పెండ్లిమర్రి రైతు సేవ కేంద్రానికి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చరల్ అధికారి బి చంద్ర నాయక్ వచ్చారని ఆయన ఈ విషయంపై మాట్లాడుతూ సరిగా లేని విత్తనాలను తిరిగి రైతు సేవ కేంద్రానికి అప్పగిస్తే తిరిగి పాటి స్థానంలో నాణ్యత గల విత్తనాలను సరఫరా చేస్తామని చెబుతూ ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# అలిరెడ్డిపల్లిలో కోటి సంతకాల సేకరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపి శ్రేణులు నిర్వహించారు. మాజీ సిఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేకతపై ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. పేద ప్రజలు, విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, వైద్యాన్ని అందించేందుకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, వీటిని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గం, శోచనీయం అని పార్టీ శ్రేణులు మండిపడ్డారు. ప్రైవేట్ పరం చేయడం వల్ల పేద ప్రజలు, విద్యార్థులు వైద్య విద్యకు, ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి, శంకరయ్య, సుబ్బారెడ్డి, గంగయ్య, వెంకట రమణ, గంగాధర్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుకుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగులయ్య, ధనుంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ వల్లూరులో సాయిల్ హెల్త్ ప్రోగ్రాం-2025

### భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన- ఏవో సాయిజ్యోతి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా సాయిల్ టెస్టింగ్ లేబరేటరీ ఏవోలు ఆధ్వర్యంలో శుక్రవారం వల్లూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, వల్లూరులో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం-%2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది, ఈ సందర్భంగా ఏవో సాయి జ్యోతి విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు, మట్టి నమూనాల సేకరణ పద్ధతులు, నమూనా సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మట్టి విశ్లేషణ విధానాలు, వివిధ పోషకాల లోపాలు మరియు వాటి ప్రభావాలపై ఆమె వివరించారు, భూసార విశ్లేషణ ఫలితాల ఆధారంగా సాయిల్ హెల్త్ కార్డు ద్వారా పంటలకు అవసరమైన ఎరువులను తగిన మోతాదులో వినియోగించడం ద్వారా నేల ఉరుకుదనం కాపాడుకోవచ్చని తెలిపారు, అదేవిధంగా భూసార పరీక్ష కేంద్రం ఏవో భారతి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ సమయంలో మొబైల్ యాప్‌లో డేటాను ఎలా నమోదు చేయాలో, భూసార పరీక్ష ఫలితాలను సాయిల్ హెల్త్ కార్డ్ వెబ్‌సైట్‌లో ఎలా పొందుపరచాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , సైన్స్ టీచర్, వల్లూరు వ్యవసాయ సహాయకుడు ప్రేమ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎర్రగుంట్లలో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఎర్రగుంట్ల పోలీసుల ఆధ్వర్యంలో వన్ ఫర్ యూనిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఆలూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ విశ్వనాథ్ రెడ్డి సూచనల మేరకు ఎస్సై నాగ మురళి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ మురళి మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రన్ ఫర్ ఇమేజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు రన్నింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసాన్ని పరిశీలించిన పురాతన శాఖ అధికారులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 400 సంవత్సరాల క్రితం నివసించిన గృహం ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు పడిపోగా ఆ నివాసాన్ని నేడు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు పురాతన వారసత్వ చారిత్రక కట్టడాలు పునర్నిర్మానాలు చేయడానికి ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ వారు లయన్ చిన్నపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గౌరీ శంకర్ దెబ్బతిన్న నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం శిథిలం తర్వాత ఆ పురాతన అనుభూతి భక్తుల్లో అలాగే ఉంచేలా చేపట్టాలని పూర్వపు మఠాధిపతి కుమారులు, కందిమల్లాయపల్లి పుర సంస్థాన గ్రామ ప్రజలు, భక్తులు అభిప్రాయాలను తీసుకొని త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరంభట్లయ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, పూజ శివయ్య యాదవ్, పూర్వపు మేనేజర్ కుమారుడు పిపిఎన్ ప్రసాద్, బోలా శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి సునీల్, తదితరులు ఉన్నారు.

# రూపారాంపేట శివాలయాన్ని సందర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

### రితీష్‌రెడ్డి దంపతులు శివాలయంలో ప్రత్యేక పూజలు



**బద్వేల్ మేజర్ న్యూస్**

బద్వేల్ మున్సిపాలిటీలోని పరిధిలోని వెలసియున్న రూపారాంపేట శివాలయములోని శివానంద స్వామి నీ బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ రితేష్ రెడ్డి ఆయన సతీమణి లీలా కైవల్యా రెడ్డి కలిసి సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని పరమ పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ రూపురాంపేట శివాలయంలో వెలిసియున్న శివలింగాన్ని దర్శించుకొని కోటి సోమవారాలు ప్రత్యేక దినము కావడంతో రితీష్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో దంపతులు ఇరువురు కార్తీకదీపం స్వామివారికి నివేదన అర్పించి అనంతరం కాయా కర్పూరం సమర్పించారు. పూజ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ శివాలయానికి సందర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా స్వామివారి దర్శించుకునేందుకు వచ్చే వృద్ధులకు వికలాంగులకు చంటి పిల్లల తల్లులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా వారికి త్వరగా స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత లేకుండా మునిసిపాలిటీ సిబ్బందిసహకారంతో శుభ్రపరచుకోవాలన్నారు. వచ్చే భక్తులకు ప్రసాదాలతో పాటు తాగేందుకు మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి , రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కే రంతు , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి , ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గీతారూత్ సేవలు అభినందనీయం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయురాలిగా విద్యారంగానికి కె.ఎం.గీతారూత్ చేసిన సేవలు అభినందనీయమని ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి, ఎస్టియు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎస్పీజీ స్కూల్, ప్రస్తుతం ఎంపీపీఎస్,పుల్లారెడ్డిపల్లె స్కూల్ నందు పనిచేస్తూ,పదవీవిరమణ చెందిన గీతారూత్ కు పుల్లారెడ్డి పల్లె పాఠశాల ఉపాధ్యాయులు చివరి రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మస్తాన్ వలి,రమణారెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలంలో ఒక మంచి ఉపాధ్యాయురాలిగా పేరొంది,ఈ ప్రాంతంలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి అందించడంలో గీతారూత్ ఎనలేని కృషి చేశారన్నారు.ఒక మంచి ఉపాధ్యాయురాలు విద్యారంగం నుంచి వైదొలుగుతున్నందుకు కొంత బాధగా ఉన్నప్పటికీ,పదవీ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి పదవీ విరమణను ఒక వరంగా భావించాలన్నారు. పదవీ విరమణ తరువాత సమాజ సేవకు కొంత సమయం కేటాయించాలన్నారు. సన్మాన గ్రహీత గీతారూత్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయురాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం తన వంతు బాధ్యతగా కృషి చేశానన్నారు.అధికారులు,సహోపాధ్యాయులు,పాఠశాల యాజమాన్యం తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారన్నారు. వారి తోడ్పాటు



మరువలేనన్నారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు వి.రమాదేవి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి,భాస్కర్ రెడ్డి,రాజేశ్వరి తదితరులు గీతారూత్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లాఅసోసియేట్అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, ఎం.వి.రమణ, ఎన్.శివారెడ్డి,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలజోజి, సిఆర్పి జోహార్ తాజ్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ విజయకుమార్, కుటుంబసభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాయింట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

### వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం వద్ద ఉద్యోగుల నిరసన



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ లో విధులు నిర్వహిస్తున్న లవ కుమార్, భరత్లను ఆ శాఖ జాయింట్ కమిషనర్ పి రవీంద్రనాథ్ రెడ్డి కులం పేరుతో దూషించి, భౌతిక దాడి ని నిరసిస్తూ వాణిజ్య పన్నుల శాఖ జేఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శుక్రవారం ఆ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవి రమణయ్య, గంగాధర్లు మాట్లాడుతూ ఉద్యోగులపై భౌతిక దాడికి పాల్పడడం, కులం పేరుతో దూషించడం నీచమైన చర్య అన్నారు. ఉద్యోగుల ప్రవర్తన నియమావళి కి జాయింట్ కమిషనర్ తీరు చట్ట విరుద్ధమన్నారు. జాయింట్ కమిషనర్ పై ప్రభుత్వం విచారణ వెంటనే పూర్తి చేసి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ముందుగా నిరసన కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు రఘురాం నాయుడు, సుదర్శన్ రెడ్డి, కృష్ణ ప్రసాదులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, లోకేష్, రవికుమార్, శ్రీనివాసులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆటలు పిల్లలకు మానసికంగా శారీరకంగా దృఢపడడానికి ఎంతగనో దోహదపడతాయి - మునిసిపల్ కమిషనర్ రాముడు స్థానిక నారాయణ పాఠశాల నందు నారాయణ ప్రీమియర్ లీగ్ ని నిర్వహించారు, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మునిసిపల్ కమిషనర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆటలు ప్రారమించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని, ఇలా ఆటలు ఆడటం వలన మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇలా గేమ్స్ లో కూడా పాల్గొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు,అనంతరం పో టీలలో గెలుపొందిన విద్యార్థులకుబహుమతులు అందజేశారు, ఈ కార్య క్రమంలో పాఠశాల ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



**కొండాపురం మేజర్‌న్యూస్ :** కొండాపురంలో ఏఐటీయూసీ ఆవిర్భావ 106వ దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యం. మనోహర్ బాబు. ఏఐటీయూసీ మండల ప్రధానకార్యదర్శి పి. వెంకటరమణ, మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను మానుకొని కార్మికులకు న్యాయం చేయాలనీ, ఇటీవల తెచ్చిన కొత్త 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని గతంలో పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడ్లను పునరుద్ధరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు పైన చెప్పిన డిమాండ్లను పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టి. సుబ్బారావు రైతు సంఘం నాయకులు వై వి సుదర్శన్ రెడ్డి యం. జయంత్, ఖాదర్ భాషా హాజీపీరా, గణేష్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఆర్ తారా దేవి ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి, జయమ్మ, అలివేలి, తదితరులు పాల్గొన్నారు

## ఏటీఎం కేంద్రంలో విద్యుత్ సమస్యతో వినియోగదారులకు తిప్పలు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న హిటాచి ఏటీఎం కేంద్రంలో సాంకేతిక లోపాలు విద్యుత్ సమస్యల కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మీడియా ఇన్‌చార్జి బి.నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీ ఎంలో విద్యుత్ బ్యాక్అప్ కోసం ఇన్వర్టర్ ఏర్పాటు చేయకపోవడంతో నగదు లావాదేవీల సమయంలో సడన్‌గా కరెంట్ పోవడంతో డబ్బులు నిలిచిపోతున్నాయని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఏటీఎంలో పనిచేసే సాంకేతిక సిబ్బంది తక్షణమే సర్వర్ రీసెట్ చేసి, ఇన్వర్టర్ కనెక్షన్ ద్వారా సిస్టమ్‌ను పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వినియోగదారుల సౌకర్యార్థం హిటాచి టెక్నీషియన్లు తక్షణమే ఇన్వర్టర్ ఏర్పాటు చేసి అంతరాయం లేని నగదు లావాదేవీలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## శ్రీనివాసా గోవింద మాల సేవా సమితి ఆధ్వర్యంలో రిమ్స్‌లో అన్నదానం కార్యక్రమం



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప న్యూ రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో శ్రీనివాసా గోవింద మాల సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు,దాతలు భక్తి భావంతో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.దాతలందరికీ ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని సమితి సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దాతలు రామ్మోహన్ రెడ్డి, సునీల్ కుమార్,ఉదయకుమార్ (ఓం నమఃశివాయ),గోపాల్, శివారెడ్డి,సింగయ్య,సి. సురేష్, శీను,పవన్,సుబ్బారాయుడు (పెయింట్ షాప్),రామ సుబ్బయ్య గోవిందా(కమిటీ పెద్ద),గంగాధర్(జి విల్‌నెస్ సెంటర్ కోచ్, కడప),పి.శేషం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సమైక్యతా పరుగు




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** దేశానికి అఖండత,ఐక్యతకు చిహ్నంగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా చెన్నూరులో సమైక్యతా పరుగు కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ పాంశాలల విద్యార్థినీ, విద్యార్థులతో పరుగు నిర్వహించారు.సీఐ కృష్ణారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి విద్యార్థులతో పరుగు పందెంలో పాల్గొని జాతీయ ఏకతా సందేశాన్ని ప్రసారం చేశారు.అనంతరం పరుగు పూర్తి చేసిన విద్యార్థులకు శీతల పానీయాలు పంపిణీ చేసి విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సీఐ కృష్ణారెడ్డి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శంకర్ నాయక్,ఆంజనేయులు,పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వై వి యూ లో ఏక్తా దివస్ ర్యాలీలో ప్రముఖులు, విద్యార్థులు



**పెండ్లిమర్రి, వై.వి.యూ.. మేజర్‌న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు జాతీయ ఉద్యమ నాయకుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,, భారతదేశ ఉప ప్రధాని అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పెండ్లిమర్రి సిఐ చల్లని దొర, ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో యోగివేమన యూనివర్సిటీలోని విద్యార్థులు, అధికారులతో ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా దాదాపు 200 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐ విద్యార్థులకు జాతీయ సమైక్యత గురించి అవగాహన కల్పించడం విశేషం.. ర్యాలీలో వై వి యు వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్,, రిజిస్ట్రార్ పద్మ, వై. వి. యు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉక్కు మనిషికి నివాళులు

## చెన్నూరులో ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** భారత ఐక్యతకు శిల్పిగా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతీ ఆధ్వర్యంలో దేశ సమైక్యతా చిహ్నంగా నిలిచిన పటేల్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతీ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ ఐక్యత,సమైక్యత కోసం కృషి చేయాలని యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు.ప్రతీ సంవత్సరం అక్టోబర్ 31న ఆయన జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆమె గుర్తు చేశారు.పటేల్ చూపిన మార్గం దేశభక్తి,ఐక్యత,సమగ్ర అభివృద్ధికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ,అర్ఐ నాగసుబ్బారెడ్డి,రెవెన్యూ సిబ్బంది కౌశిక్,విఅర్ఓ వెంకటసుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప: ప్రభుత్వ మెడికల్ కళాశాల, రిమ్స్‌లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జమున మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు తమ భవిష్యత్తును సమర్థంగా తీర్చిదిద్దుకోవాలని, సమాజానికి సేవ చేయడం నిజమైన వైద్యుడి లక్ష్యమని సూచించారు.కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు సీనియర్లు హార్దిక స్వాగతం పలుకుతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ రంగస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ సుశీల, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ నాగశ్రీలతతో పాటు అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువరానివి అని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్150 వ జయంతిని పురస్కరించుకుని పోలీసులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, విద్యార్థులు మరియు మీడియా వారు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ శ్రీనివాసులు మరియు ఎస్ఐ కొండారెడ్డి లు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్రం తరువాత 560 కి పైగా చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసి దేశాన్ని ఏకం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు భారతదేశానికి ఏక ఖండంగా తీర్చిదిద్దిన సమైక్యత స్ఫూర్తిదాత అని కొనియాడారు. ప్రతి ప్రతి వ్యక్తి మనస్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ఆదుకోండి

### – అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి
### – అన్నదాతలకు జరిగిన నష్టం గురించి తహసిల్దార్, వ్యవసాయ అధికారి లకు వినతిపత్రం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను సష్టించిన బీభత్సంతో దువ్వూరు మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తహసిల్దార్ సంజీవరెడ్డి, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్ళారు. శుక్రవారం దువ్వూరులో తహసిల్దార్ సంజీవరెడ్డి , వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి లను కలిసి తుఫాను నష్టం వివరాలతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో రైతులు సాగుచేసిన వరిపంట నేలటూరు , పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, కాన గూడూరు , మాచనపల్లె గ్రామలలో రైతులు సాగుచేసిన పంటలు కుందునది ప్రాంతంలో రాజోలినుంచి వచ్చిన తీవ్ర వరద నీటితో మునిగాయని వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని వినతి పత్రంలో కోరారు. అలాగే రామాపురం మీర్జాఖాన్ పల్లె , గొల్లపల్లె , గుడిపాడు, చల్లబసాయపల్లె, మనే రామ్ పల్లె, చిన్న సింగన పల్లె , మదిరేపల్లె , దాసరి పల్లె, నీలాపురం, మూడిండ్ల పల్లె , ఎంకుపల్లె దువ్వూరు, తదితర గ్రామాలలో మినుము, కె.పీ. ఉల్లి, వేరుశెనగ, మొక్కజొన్న, చీని తోటలు, సన్న నిమ్మకాయ తోటలు, తదితర పంటలు సాగు చేశారని, అక్టోబర్ నెలలో భారీగా వర్షాలు కురవడంతో పంటకు తేమశాతం ఎక్కువ పంట కుళ్ళిపోవడం జరిగిందని, వినతి పత్రంలో అధికారులను కోరారు తుఫాను ప్రభావిత గ్రామాలలో వేగంగా పర్యటించి ప్రజలకు అండగా నిలబడాలి. పంట నష్టం అంచనా కోసం



సచివాలయ ఉద్యోగుల సహకారాన్ని తీసుకుని, క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న ప్రతి పైరు సాగు చేసిన రైతులకు న్యాయం జరిగేలా పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు అధిక మొత్తంలో పంట నష్ట పరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణం రైతులకు పంట నష్టపరిహారం వచ్చేలా చూడాలని అఖిల భారత రెడ్డి సంఘం ప్రతినిధులు కోరారు

# లింగారెడ్డి ఓబులరెడ్డి జ్ఞాపకార్థం బిల్డర్ మస్తాన్ రెడ్డి దివ్యాంగులకు చేయూత

### దివ్యాంగులకు బిల్డర్ మస్తాన్ రెడ్డి గృహోపకరణాలు (స్టీల్ సామాగ్రి) పంపిణీ.

**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్నేహశీలిగా, సాత్వికునిగా, సేవాతాత్పరునిగా, ఊరికిఉపకారిగా నల్లపురెడ్డిపల్లె గ్రామంలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి, గ్రామస్తుల%శీ%దరి మన్ననలు చూరగొన్న లింగారెడ్డి ఓబులరెడ్డి చిరస్మరణీయుడని, ఆయన వర్ధంతి సందర్భంగా వారికుమారుడు బిల్డర్ లింగారెడ్డి మస్తాన్ రెడ్డి దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు . పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామవాసి దివంగత లింగారెడ్డి ఓబుల రెడ్డి వర్ధంతి సందర్భంగా, పట్టణంలోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో, లింగా కన్ స్ట్రక్షన్స్ యజమాని మస్తాన్ రెడ్డి కుమారుడు సాయిచరణ్ రెడ్డి 25 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన స్టీల్ సామాగ్రిని వితరణగా పంపిణీ చేశారు. అంతకుముందు స్వర్గీయ ఓబులరెడ్డి పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని రెండునిమిషాలు అందరూ మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ కుమార్, సభ్యులు బాబు, ప్రభాస్, విష్ణు, వలి తదితరులు పాల్గొన్నారు.



# పులివెందుల మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తాం

### పులివెందులలో వైసీపీకి షాక్ – టీడీపీలోకి భారీగా చేరికలు
### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా అడుగులు పడుతున్నాయి. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో, స్థానిక మున్సిపాలిటీ నాయకుల ఆధ్వర్యంలో రాజారెడ్డి వీధికి చెందిన సాయితో అతని కుటుంబం సభ్యులతో సహా అతని బంధువులు పెద్ద ఎత్తున వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### కూటమి సంక్షేమానికే మా మద్దతు

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు అడుగడుగునా అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. “అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని పట్టించుకోలేదు, ఇప్పుడు మా అవసరం ఉందని టీడీపీలోకి వెళ్లొద్దు అని బ్రతిమిలాడుతున్నారు” అని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే తాము స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నామని స్పష్టం చేశరు.పులివెందుల మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక




విషయాలను ప్రస్తావించారు త్రాగునీటి సమస్య లేదు: పులివెందుల మున్సిపాలిటీలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీరు సరఫరా అవుతుందని ఆయన భరోసా ఇచ్చారు. సీఎం పర్యటన: వచ్చే నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటనకు రానున్నారని బీటెక్ రవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు శాపం

### స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధం

### వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకుశాపంగా మారుతుందని, వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ 1 వ వార్డ్ జయమ్మ కాలనీలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి, మైనార్టీ నాయకులు ప్రక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జయమ్మ కాలనీలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడంతో వారే స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు. పేద విద్యార్థులు మెడికల్ సీట్ కొనాలంటే కోట్లు డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. మెడికల్ కాలేజీకి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూటమీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి వైకాపా జెండా ఎగరేస్తాం అన్నారు.వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుబ్బయ్య, షరీఫ్, రఫీ,అశోక్ మహిళా నాయకురాలు లక్ష్మీ దేవి ,గురమ్మా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకే కోటి సంతకాల సేకరణలు

### ప్రభుత్వ కుట్రలను సాగనీయం

### వైకాపా మండల అధ్యక్షుడు బి రవీంద్రారెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్ :** పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేసే ప్రభుత్వం యత్నాలను సాగనీయబోమని వైకాపా మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి స్పష్టం చేశార్ను మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అగడూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించార్ను ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే కోటి సంతకాల సేకరణలు ప్రారంభించామని వివరించార్ను గ్రామస్తులు సంతకాల సేకరణలో స్వచ్ఛందంగా పాల్గొన్నార్ను ఎంపీటీసీ కొప్పల శివశంకర్ రెడ్డి మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి బి వెంకటరామిరెడ్డి బి రజనీకాంత్ రెడ్డి కొప్పల బంగారు మునెయ్య జింకా అశ్వని కుమార్ కుడుముల మధుసూదన్ రెడ్డి మార్తల గురుమోహన్ రెడ్డి దస్తగిరి జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు యస్ లక్ష్మి రెడ్డి యాడికి బాబు తదితరులు పాల్గొన్నారు.

## తంగేడుపల్లిలో జాతీయ ఐక్యత సంబరాలు

### - ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత సంబరాలను నిర్వహించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తంగేడుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలతో కలిసి ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ ఎస్ఎస్ విభాగం ద్వారా ప్రత్యేక శిబిరాలతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు పాటుపడ్డారని, దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేనివని తెలిపారు. కార్యదక్షత, కార్యదీక్షత, దృఢ సంకల్పం, దార్శనికత కలిగిన సర్దార్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలతో దేశ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. 50 మొక్కలను నాటి వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షమీనా బాను, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, వైద్య సిబ్బంది సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ" ప్రోగ్రామ్

### సింహాద్రిపురం ఎస్సై రవికుమార్




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా సింహాద్రిపురం పోలీస్ వారి ఆధ్వర్యంలో కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సింహాద్రిపురం టౌన్ లోని బుద్దాయి పల్లె సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు "లిరన్ ఫర్ యూనిటీ" ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సింహాద్రి ప్రధాన రహదారిలలో తన పోలీస్ సిబ్బంది చిన్నారులతో రన్ ఫర్ యూనిటీ" ప్రోగ్రామ్ చేపట్టి ఆయన మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం

### ట్రాఫిక్ సిఐ హాజీ వలి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భముగా 3 కె ఎమ్ రన్ లో ట్రాఫిక్ సి.ఐ, .హాజీవలి తన సిబ్బందితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా యస్.పి నచికేత్ విశ్వనాథ్ మరియు డి.యస్.పి శ్రీ. మురళి ఆదేశాలపై, డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భముగా శుక్రవారం ఉదయము 6.00 గంటలకు పులివెందులలోని జేఎన్టీయూ కాలేజినుండి 3 కె ఎమ్ రన్ లో ఇన్స్పెక్టర్ హాజీవలి, యస్.ఐ విష్ణు నారాయణ, ట్రైనీ యస్.ఐ సుభహాన్ , పోలీసు సిబ్బంది మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భముగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదిన డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నేషనల్ యూనిటీ డే రాష్ట్రీయ ఏకతా దీవస్ గా జరుపుకుంటారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ ప్రభావముతో ఆయన స్వాతంత్ర సమరములో కీలక నాయకత్వము వహించారని తెలిపారు. స్వాతంత్రము అనంతరము ఆయన భారత మొదటి ఉపప్రదాని మరియు గృహమంత్రి అయ్యారని తెలిపారు. 562 దేశీయ రాజ్యాలను భారత దేశములో విలీనము చేయడము వలన ఆయనకు ఉక్కు మనిషి అని పేరు వచ్చిందని గుర్తు చేసారు. ఆయన ధైర్యం, క్రమశిక్షణ మరియు దేశభక్తి భారతదేశ చరిత్రలో చిరస్మరణీయముగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ ఐక్యత మూలస్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు అనగానే మనకు గుర్తొచ్చేది ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వం, దేశ ఐక్యతకు ప్రాణం అర్పించిన వ్యక్తిత్వం. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నాడియార్ గ్రామంలో జన్మించిన ఆయన, న్యాయవృత్తిని చేపట్టినా, దేశ స్వాతంత్ర్య పోరాటమే తన జీవిత ధ్యేయంగా మలచుకున్నారని బిజెపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మీసేవ లక్ష్మి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రభావంతో ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పాల్గొని, అనేక ప్రజా సంఘటనలకు పునాదులు వేశారు.అంబేద్కర్‌కు అపర మద్దతు..భారత రాజ్యాంగ రచనకై ఏర్పడిన భారత రాజ్యాంగ సభలో సీనియర్ సభ్యుడిగా వల్లభాయ్ పటేల్ మంచి సహకారాన్ని అందించాడు. అంబేద్కర్‌ని డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా నియమించడంలో ముఖ్య పాత్ర పోషించాడు. భారత రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా పనిచేశాడు. పటేల్ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ ఏకీకరణకు అత్యంత కీలకమైన పాత్ర పోషించారు. ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థల రూపశిల్పి..ఆయన కఠినమైన, న్యాయమైన నిర్ణయ శక్తి వల్లే మన దేశం ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రభుత్వం కింద ఒకటిగా నిలిచింది. తన దృష్టిలో భారతదేశం కేవలం రాజకీయ సమాఖ్య కాదు- ఇది మనసుల సమైక్యం. ఐఏఎస్, ఐపీఎస్ వంటి పరిపాలనా వ్యవస్థలను రూపుదిద్దడంలో పటేల్ కృషి ఇప్పటికీ భారత పరిపాలనా వ్యవస్థకు మద్దతు స్తంభంగా ఉంటుంది. ఆయన మాటలు, కర్ణాటక నుంచి కశ్మీర్ వరకు మనందరిలో దేశభక్తిని రగిలిస్తాయి. నేడు గుజరాత్‌లోని నర్మదా నదీ తీరాన సాధుబెట్ అనే చిన్న దీవిలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (182 మీటర్లు) ఏకత్వ చిహ్నాం 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' ఆయన విశాల హృదయానికి, భారత ఐక్యతా సంకల్పానికి సజీవ నిదర్శనం. వీటన్నిటిని సింహాద్రిపురం పురవీధుల్లో జరిగిన సభలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మీసేవ లక్ష్మి నారాయణ రెడ్డి అందరికి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, బీజేపీ యువ మోర్చా రాంప్రకాష్ రెడ్డి, బీజేపీ బీసీ మోర్చా రామాంజనేయులు రాయలసీమ భాగవత మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాంబ శివ రెడ్డి రైతులు, అభిమానులు, మహిళలు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సభ ముగిసిన తరువాత స్వీట్స్ పంచి ఘనంగా జరుపుకున్నారు.

## మాలలు తమ హక్కుల కోసం పోరాడాలి

### జిల్లా అధ్యక్షులు పులిమి ప్రసాద్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మాలలు హక్కుల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పులిమి ప్రసాద్ అన్నారు. సోమవారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు.స్వాతత్ర్యం వచ్చి 76 సంవత్స రాలు కావస్తున్నా ఇప్పటికీ మాలలు, ఇల్లు, ఇళ్ల స్థలాలు,పెం ఛన్ల కోసమే పోరాటం చేయాల్సిన వేస్తోందని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సాధించు కోవాలి పిలుపునిచ్చారు.డా బీ ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు రావాలని కోరారు.ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా ఎదిగిన పుడే సమాజం లో గౌరవం ఉంటుం దని చెప్పారు.త్వరలో కడపలో మాలల సమ్మేళన సభ నిర్వహిస్తా మని చెప్పారు.

# భరత జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి!

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు – ఘనంగా “ఏక్తా దివస్” సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలు

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** భిన్నత్వంలో ఏకత్వం, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా వెలుగొందుతున్న.. మన భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిస్తూ.. అదే “ఏక్తా దివస్” ముఖ్య ఉద్దేశ్యమని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని.. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. రాష్ట్రీయ “ఏక్తా దివస్” కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా...డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలెక్టరేట్ అధికారులతో కలిసి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. భారతదేశపు “ఉక్కు మనిషి”గా ప్రపంచ దేశాలకు స్ఫూర్తిని ఇచ్చిన.. సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి రోజును.. భారత ప్రభుత్వం “ఏక్తా దివస్” గా పరిగణించి ఆయనను స్వరించుకోవడం అభినందనీయం అన్నారు. 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు జన్మించిన సర్దార్.. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా.. స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేశారన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడైన సర్దార్.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగిన స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నారన్నారు.బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం సర్దార్ అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించడంతో పాటు.. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారని, అందులో.. అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా కూడా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హెూంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని.. ఆయన సేవలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా.. గుజరాత్‌లోని నర్మదా నది తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో.. 2018



అక్టోబరు 31న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఈ విగ్రహానికి ‘స్టాట్యూ ఆఫ్ యూనిటీ’ (ఎకత్వ చిహ్నము) అని నామకరణం చేశారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ముందుగా.. “దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషిచేస్తానని” సభకు హాజరైన వారందరి చేత డిఆర్ఓ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి స్టెప్ సీఈవో విజయ్ కుమార్ మెప్మా పిడి కిరణ్ కుమార్, కలెక్టరేట్ లోని సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.లకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విధ్యార్థిని పట్ల హర్షం వ్యక్తం చేసి, నగదు ప్రోత్సాహం అందించారు. ఈనెల 7 నుంచి 9 వరకు మన్యం జిల్లా, పార్వతీపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. తమ విధ్యార్థులు అన్ని రంగాల్లో రానించడం చాలా సంతోషంగా ఉందని, ఉత్తమ విద్య అభ్యసనతో పాటు క్రీడల్లో రానించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలు ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్ కీ భరోసా కల్పించే దిశగా విధ్యార్థులు కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా పిఇటి మాస్టర్, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అభినందించారు. విధ్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకుని తమ కళలను సాకారం చేసుకోవాలన్నారు.

# గర్భవతులను సకాలంలో గుర్తించాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యశాఖ కార్యాలయం నందు మాతృ మరణాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి హైరిస్క్ గర్భవతులను సకాలంలో గుర్తించి వారిని తరచూ స్త్రీవాది నిపుణులకు చూపించాలని, ఒకవేళ సమస్య ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించాలని చెప్పారు.గర్భవతి అయినది మొదలు మంచి పోషక విలువలు కలిగిన ఆహారము తీసుకోవాలని, రోజుకు ఎనిమిది గంటలు నిద్రపోవాలని, ప్రతి గర్భవతిని సాధారణ కాన్పు కోసం సిద్ధం చేయాలని, సాధ్యమైనంత వరకు సిజేరియన్ ఆపరేషన్ జరగకుండా చూడాలని తెలిపారు.ప్రతి నెల గర్భవతికి పి.ఎం.ఎస్.ఎం.ఏ. ప్రోగ్రాంలో రక్త పరీక్షలు, స్కానింగ్ చేయించాలని డాక్టర్ లక్ష్మీ సుశీల గారు స్త్రీ వ్యాధి




నిపుణులు సూచించారు. ఈ సమావేశంలో డి.సి.హెచ్.స్ డాక్టర్ హిమ దేవి, జనరల్ మెడిసిన్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, యూ.పి.హెచ్.సి. డాక్టర్ శాంతి కుమార్, ప్రైవేటు హాస్పిటల్ స్త్రీ వ్యాధి నిపుణులు, డి.పి. హెచ్.ఎన్.ఓ. ఇంచార్జి శాంతి లత, 108 బి.సుబ్రమణ్యం, సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖధికారి డీఈవో శంషుద్దీన్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కు పిడిఎస్ యు, నాయకులు వినతి జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కు పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, రాష్ట్ర అధ్యక్షుడు డి.ఎం.ఓబులేష్ యాదవ్ వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిఈబి సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి ఉపయోగించుకొని డీసీఈబి అకౌంట్లో ఉన్న డబ్బులు ప్రతివారం కర్నూలుకు వెళ్లే దానికి తన సొంత కారుకు డీజిల్ చెల్లించడం జరుగుతుందని, ఎస్జిటీ ట్రాన్స్ఫర్స్ విషయంలో ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఒక లక్ష రూపాయలు డిసీఈబి అకౌంట్లో లేకుండా వాడుకోవడం జరిగిందన్నారు, అదేవిధంగా డీఎస్సీ కొరకు విడుదలైన డబ్బులల్లో డిసిఈబి ద్వారా 95,000 స్వాహా చేశారన్నారు. 2025 మార్చ్ లో జరిగిన ఓపెన్ పరీక్షలలో కోఆర్డినేటర్ సాంబశివరెడ్డి ద్వారా వివిధ సెంటర్ల నుండి వసూలు చేసిన డబ్బులు సుమారుగా 25 లక్షల పైగా చెల్లించారన్నారు, ఇందులో ఆర్జెడి శామ్యూల్ వాటా కూడా ఉందన్నారు. డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రామకృష్ణ ద్వారా ఇటీవల గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్లే స్కూల్ గుర్తింపు లేదంటూ నోటీసులు ఇచ్చి మూసివేయాలంటూ హుకం జారీ చేసి కడప ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది ద్వారా



వేలాది రూపాయలు ప్లే స్కూల్ యాజమాన్యం దగ్గర బేరం కుదుర్చుకున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా మంజూరైన ప్రైవేట్ పాఠశాలల్లో విషయంలో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకున్నారన్నారు.ఇందులో డిఈఓ శంషుద్దీన్ తో పాటు ఆర్జెడి శామ్యూల్, ఏడి విజయకుమార్ ప్రధాన సూత్రధారులు ఉన్నారు. కావున పై అంశాలన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవినీతి అక్రమాల బాధపడుతున్న డిఈఓ శంషుద్దీన్ ను ఇతర అధికారులను సస్పెండ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి చెస్ చాంపియన్షిప్ పోటిల్లో ఘన విజయం

## – రాష్ట్రస్థాయి చాంపియన్షిప్ పోటిలకు ఎంపిక
## – విధ్యార్థిని పట్ల కరస్పాండెంట్ హర్షం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ చాంపియన్షిప్ పోటిల్లో తమ పాఠశాల విద్యార్థిని తలారి ధాను ఘన విజయం సాధించినట్లు శ్రీచై తన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంగ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈనెల 30న జిల్లాస్థాయి అండర్–17 విభాగ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విధ్యార్థిని పట్ల హర్షం వ్యక్తం చేసి, నగదు ప్రోత్సాహం అందించారు. ఈనెల 7 నుంచి 9 వరకు మన్యం జిల్లా, పార్వతీపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. తమ విధ్యార్థులు అన్ని రంగాల్లో రానించడం చాలా సంతోషంగా ఉందని, ఉత్తమ విద్య అభ్యసనతో పాటు క్రీడల్లో రానించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలు ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్ కీ భరోసా కల్పించే దిశగా విధ్యార్థులు కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా పిఇటి మాస్టర్, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అభినందించారు. విధ్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకుని తమ కళలను సాకారం చేసుకోవాలన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు

## – ఆర్కేవ్యాలీ ఎస్సై రంగరావు – విధ్యార్థులతో కలిసి ఐక్యత ర్యాలీ




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దేశ స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆర్కేవ్యాలీ ఎస్సై రంగరావు తెలిపారు. శుక్రవారం సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విధ్యార్థులతో కలిసి ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సర్దార్ పటేల్ ఐక్యత కోసం కృషి చేశారని, దేశానికి ఎనలేని సేవలుఉ అందించారన్నారు. ఆయన జయంతిని ఐక్యమత్యానికి చిహ్నంగా జరుపుకుంటారన్నారు. అనంతరం ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డా.రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, అధికారులు తిరుపతిరెడ్డి, గోవర్ధన్, కోనప్ప, రత్నకుమారి, శ్రీకాంత్ రెడ్డి, జిలాని తదితరులు పాల్గొన్నారు

# కే పి ఉల్లిపంటల పరిశీలన

## – పొలంలో మురుగునీటిని వెంటనే తొలగించాలి
## – ఉద్యాన అధికారి రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కేపీ ఉల్లి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు తెలిపిన మైదుకూరు హార్టికల్చర్ అధికారి రామకృష్ణ. శుక్రవారం దువ్వూరు మండలంలోని చిన్న సింగనపల్లె, మదిరేపల్లె, నీలాపురం గ్రామాలలో కెపి ఉల్లి తోటలను పరిశీలించి వర్షం తగ్గిన నేపథ్యంలోనివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించిన ఉద్యాన అధికారి రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు నీరును సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించాలన్నారు .2–3 సార్లు 6 గ్రాముల పొటాషియం నైట్రేట్ (13–0–45) లీటరు నీటికి కలిపి వారంవ్యవధిలో పంటపై పిచికారీ చేయాలన్నారు.సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని వకగ్రాము లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసినట్లయితే మొక్కలు త్వరగా కోలుకుంటాయి అని తెలిపారు.ప్రధాన పొలంలో మొక్కల వయస్సు 45 రొజుల లోపు ఉన్నట్లయితే పైపాటుగా ఎకరాకు 60 కిలోల యూరియా 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని రామకృష్ణ తెలియజేశారు.

## నేటి నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 417వ జయంతి మహోత్సవములు

### 2న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అవతరించిన పవిత్ర సుదినం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సప్తద శోత్తర (417వ) జయంతి మహోత్సవములు దేవదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. నేటి శనివారం నుంచి 3వ తేదీ సోమవారం వరకు జరుగుతాయి. శనివారం కార్యక్రమాలు శ్రీ స్వామివారి సుప్రభాత సేవ, పారాయణం వేద స్వస్తి, ఉపనిషత్తులు, మహాగణపతి పూజ, గోపూజ, మహా సంకల్పం వాస్తు హోమం ,అఖండ స్థాపన , ప్రధాన కలశ స్థాపనం, హరికథా కాలక్షేపం, రెండవ తేదీన ఆదివారం కార్తీక శుద్ధ ద్వాదశి శ్రీ స్వామి వారు అవతరించిన పవిత్ర సుదినం సందర్భంగా 417 కలశ ము లతో అత్యంత వైభవంగా ఊరేగింపుగా పార్కు నందు ప్రతిష్టించిన శ్రీ స్వామివారి శిలా మూర్తికి పంచామృత విశేష క్షీరాభిషేకం రేయిస్తారు, అలాగే రాత్రికి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తారు, మూడవ తేదీ సోమవారం పూర్ణాహుతి,ప్రసాద వినియోగంతో ముగుస్తాయి .తాత్కాలిక ఆధ్వరులు ఈ కార్యక్రమాలు ఆచార్య శ్రీ ఇ డమ కంటి జనార్ధన శివాచార్య , శ్రీ పడమ కండ్ల వెంకటాచార్యులు, శ్రీ పోలేపల్లి రామబ్రహ్మం నిర్వహిస్తారు. ఇప్పటికే వచ్చిన భక్తులకు చలువ పందిర్లు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం విద్యుత్ దీపాల అలంకరణలతో అలంకరించారు. ప్రత్యేక క్యూ లైన్ అన్నదానం కార్యక్రమం పలు సాంస్కృతి కార్యక్రమాలు వారు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

## దొంగ అరెస్టు

### రిమాండ్‌కు పంపించిన పోలీసులు.




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు కేసులో ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలానికి చెందిన దర్శినాల ఏడుకొండలు 29 సం"లు అతని గురించి రాబడిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పోరుమామిళ్ల పట్టణంలోని మలకత్తువ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏడుకొండలు హీరో గ్లామర్ మోటార్ సైకిల్ పై గిద్దలూరు వైపు వెళుతుండగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్ఐ తిమోతి మరియు సిబ్బంది లు అతని వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, సుమారు 35 గ్రాముల బంగారం సరుడు మరియు ఒక సెల్ఫోన్లో స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్ కు పంపినట్టు సీఐ తెలిపారు. అనంతరం సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు ప్రయాణాలు చేసేటప్పుడు అలాగే బహిరంగంగా బయటకి వచ్చినప్పుడు బంగారు వస్తువులపై జాగ్రత్త వహించాలని సూచించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భముగా నాగభూషణం కళాశాలలో వేడుకలు

### 5వఆంధ్రా గర్ల్స్ ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్ నిర్వహించిన కాలేజీ యాజమాన్యం





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భముగా శుక్రవారం నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాల నందు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత కొన్ని దశాబ్దాలుగా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో విద్యార్థులకు ఎన్.సి.సి. లో శిక్షణను ఇప్పిస్తున్నారని ఇందులో భాగంగా 5వ ఆంధ్రా గర్ల్స్ ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్ నిర్వహించామని కళాశాల పరిపాలన అధికారి వెంకట సాయికృష్ణ తెలిపారు. అదేవిధంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నేడు 5ఆంధ్రా ఎన్.సి.సి. తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూ వాడ్వా సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆయన గొప్పతనాన్ని విద్యార్థులతో పంచుకుంటారు. ఈ రోజే కళాశాలలో ఆర్మీ ఎన్రోల్మెంట్ జరగటం యాదృచికమని,కళాశాల నుంచి 43 మంది విద్యార్థినులు ఆర్మీ ఎన్రోల్మెంట్‌కి సెలెక్ట్ అయ్యారని ఆయన తెలియజేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో 5ఆంధ్రా ఎన్.సి.సి. తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూ వాడ్వా, నాయబ్ సుబేధర్ నీరజ్ కుమార్ జిహా, హవాల్దర్ యం. రమేష్, కళాశాల ఎన్.సి.సి., సి.టి.ఓ తులసి, కళాశాల ఎన్.సి.సి. లెఫ్టినెంట్ బాల ఓబులేసు తదితరులు పాల్గొనారు.

## ముద్దనూరులో 'రన్ ఫర్ యూనిటీ'




**ముద్దనూరు మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఐక్యతను చాటుతూ ముద్దనూరులో సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని కోరుతూ, రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని ఎస్ వెంకటాపురం కాలనీలో శుక్రవారం 'సివిల్స్ రైట్స్ డే' కార్యక్రమాన్ని అట్లూరు తహసిల్దారు సుబ్బలక్షుమ్మ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి అట్లూరు ఎంపీడీవో వెంగముని రెడ్డి, అట్లూరు ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని గ్రామాల్లో ఒకరికొకరు కలిసి కట్టుగా జీవనం సాగించాలని గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.

## ఆలయానికి ద్వారా బంధాలు

### వెల్లాలలో ప్రత్యేక పూజలు



**రాజుపాళెం,మేజర్ న్యూస్ :** అతి ప్రాచీనమైనవెల్లాల శ్రీ సంజీవరాయ స్వామి ఆలయపునఃనిర్మాణంలో భాగంగా శుక్రవారం గ్రానైట్ రాయితో అద్భుతంగా మొలచిన ద్వారబంధాలను ఏర్పాటు చేశారు ఇప్పటికే గ్రానైట్ రాయితో గర్భగుడి అంతరాలయం మండపం నిర్మాణం పనులు శరవేగంగా జరిగాయి ముందుగా గర్భగుడి వద్ద ప్రత్యేక పూజలు అనంతరం క్రేన్ సహాయంతో ద్వారబంధనలను నిలిపారు దేవాదాయశాఖ ఆలయపునః నిర్మాణానికిరూ2.90 కోట్లు నిధులు మంజూరు చేయగా దేవస్థానం సర్వ శ్రేయ నిధిరూ65 లక్షలు మొత్తం 3.55 కోట్లతో ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి నవంబర్ నెలకి లోపు పైకప్పు పనులు పూర్తికానున్నాయి ద్వారబంధాల పూజాకార్యక్రమంలో ఆలయఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కెవి రమణ మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి మాజీ ఆలయ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి నరసింహారెడ్డి సుజారాణి అచ్చమ్మ సూర్యనారాయణ రెడ్డి అశోక్ మహారాజా రెడ్డి హృషికేశవరెడ్డి అర్చకులు పాల్గొన్నారు

## సామాన్యులపై భారం లేకుండా చూడాలి

### మున్సిపాలిటీకి ప్రభుత్వంనుండి ఒక్క రూపాయి రాలేదు - -సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### వీధిలైట్లు, యూజీడీ, మంచి నీటి సమస్యలు లేకుండా చూడాలి - మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్






**పులివెందుల మేజర్‌న్యూస్ :**పులివెందుల మున్సిపాలిటీలోని సామాన్యప్రజలపై భారం లేకుండా చూడాలని..పన్నులను పెంచి ఇబ్బందులకు గురిచేయవద్దని మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్హాల్లో మున్సిపల్ కమీషనర్ రాముడు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వంచారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ తోపాటు మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ హాఫిజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎజెండా చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధా యం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సకాలంలో ఇంటిప న్నులు, ఇతర పన్నులను చెల్లించే విధంగ చూడాలన్నారు. సామాన్య ప్రజలపై భారంలేకుండా చూడాలన్నారు. అమాంతంగా ఇన్నుపన్నులు 33శాతం జీఎస్టీ తగ్గిస్తామని చెప్పి పెంచితే ఇబ్బందులు పడుతారన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో సమస్యలు ఉంటే ఆవార్డులోని కౌన్సిలర్కు తెలియజేయలన్నారు. యూజీడీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పగిలిపోయిన యూడీడీ మూతలను ఏర్పాటు చేయాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ చేపట్టాలన్నారు. మంచినీటి సమస్యతలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# గ్యాప్ పొలంబడి కార్యక్రమం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామంలో ప్రతి వారం శుక్రవారం గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో తక్కువపెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం, నాణ్యమైన దిగుబడి పొందడం ముఖ్య ఉద్దేశము గ్రామంలోని రైతులతో కలసి పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా వి.ఏ.ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ పంటలకు సరైనయాజమాన్య పద్ధతులు మట్టి నిర్వహణ, కంపోస్ట్ మరియు సేంద్రియ ఎరువుల వాడకం.నీటి వినియోగంలో సమర్థవంతమైన పద్ధతులు పంటలకు వచ్చే తెగుళ్లు, కత్తెర పురుగు వంటి సమస్యలను గుర్తించి, నివారించడం పంట కోతల నుండి విక్రయం వరకు జాగ్రత్తలు పాటించడం. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆదాయాన్ని పెంచడానికి, నాణ్యమైన పంట ఉత్పత్తులను ప్రోత్సహించడానికి గ్యాప్ పొలం బడి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయి.అలాగే పర్యావరణ విశ్లేషణ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం నకు వ్యవసాయ విస్తారం అధికారి యం.ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శ్రీనివాసులు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## నవంబర్ 2వ తేదిన టెక్నికాయిట్ ఏంపికలు

**కడప, మేజర్‌న్యూస్:** నవంబర్ 2వ తేది ఆదివారం నాడు పులివెందులలోని ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు టెక్నికాయిట్ ఏంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అద్యక్ష కార్యదర్శులు పి.రామసుబ్బారెడ్డి, జి.వి.రమణారెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఏంపికైన వారు నవంబర్ 7వ తేది నుంచి 9వ తేది వరకు మూడు రోజుల పాటు బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది అని తెలిపారు. 18సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ఈ ఎంపికల లో పాల్గొనవచ్చని తెలిపారు. రవాణ చార్జీలను అసోసియేషన్ భరిస్తుందని తెలిపారు. ఏంపికలకు వచ్చే వారు ఒరిజినల్ ఆధార్ కార్డ్ తీసుకోని రావాలి కోరారు. ఇతర వివరాలను సెక్రటరీ జివి రమణారెడ్డి 91826 61748ని సంప్రదించాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### కడప యూనియన్ బ్యాంకు కడప ప్రాంతీయ అధికారిని లక్ష్మీ తులసి




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కడప యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారిని లక్ష్మీ తులసి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో యూనియన్ బ్యాంకు మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వాధి వీధి విక్రయదారులకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 193 మంది వీధి విక్రయదారులకు రూ.31 లక్ష 50 వేలు మొత్తాన్ని చెక్కు ద్వారా లబ్ధిదారులకు అందించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1 కోటి 20 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ సంవృద్ధి పథకాల అమలులో యూనియన్ బ్యాంకు ముందంజలో ఉంటుందని తెలిపారు. బ్యాంకు ద్వారా అందే తక్కువ ప్రీమియం గల ఇన్సూరెన్స్ పథకాలపై పిఎం సురక్ష బీమా, పీఎం జీవన జ్యోతి బీమా ఇన్సూరెన్స్ పథకాలు, అటల్ పెన్షన్ పథకాలు గురించి వివరించారు. మెప్మా టీఎంసీ నాగేంద్ర మాట్లాడుతు మహిళల ఆర్థిక అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న తోడ్పాటు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ శ్రీ పుల్లయ్య, సిఓ లు వసంత్ కుమార్ ,హరిత, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర ,ఫీల్డ్ ఆఫీసర్ శరత్ లతోపాటు రుణ గ్రహీతలు, మహిళ సంఘుల సభ్యులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవడంలో కాలయాపన తగదు

**డిప్యూటీ తాసిల్దారు వినతి పత్రం ఇచ్చిన డివైఎఫ్ఐ నాయకులు..**

**ఉపాధ్యాయుడు రాధాకృష్ణ పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి..**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవడంలో అధికారులు కాలయాపన తగదు అనిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. వివరాల్లోకెళితే గత కొద్ది రోజుల కిందట బ్రహ్మంగారి మఠం కందిమల్లాయపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పై విచారణ పేరుతో కాలయాపన తగదని తక్షణమే ఆయన పై పోక్సో కింద కేసు నమోదు చేసి విధులు నుండి సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బద్వేల్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దార్ రంగనాథ్ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం నందు కందిమల్లాయపల్లెలో ఎంపీపీ స్కూల్‌లోని రాధాకృష్ణ అనే కీచక టిచర్ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన అందరికీ తెలిసిందే.సంఘటన వెలుగుచూసి ఆరు రోజులు అవుతున్న కీచక ఉపాధ్యాయుడు రాధాకృష్ణ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు అని ప్రశ్నించారు.విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులే బిడ్డలు లాంటి విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దారుణం అన్నారు.విచారణ పేరుతో కీచక ఉపాధ్యాయుడి పై చర్యలకు జాప్యం చేస్తున్నారని అన్నారు.దీనిని బట్టి చూస్తే అనేక అనుమానాలకు తావిస్తున్నట్లు ఉంది అన్నారు.తక్షణమే కీచక ఉపాధ్యాయుడు రాధాకృష్ణ పై పోక్సో కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని విధుల నుండి తప్పించి సస్పెండ్ చేయాలని అన్నారు.లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ బద్వేల్ రూరల్ అధ్యక్షులు ముడమల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అంశాలపై వక్తృత్వ పోటీలు

### విద్యార్థుల్లో నైతికత, పారదర్శకత నింపేందుకు కృషి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల నియంత్రణ, విద్యార్థుల్లో నైతికత, పారదర్శకత నింపేందుకు వక్తృత్వ పోటిలను నిర్వహించారు. శుక్రవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం-5 ఆధ్వర్యంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సహకారంతో విజిలెన్స్ అవర్నేస్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ 5 విభాగం అధికారి శ్రీకాంత్ రెడ్డి పలు అంశాలపై మాట్లాడి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవినీతి నిరోధకం, విజిలెన్స్ ని ప్రోత్సాహించడంలో పౌరుల పాత్ర గురించి విధ్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆకాంక్షించిన సాముహిక బాధ్యత భావనను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 10 విభాగం అధికారి జిలాని తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇంటి పట్టాలు మంజూరు చేసి కాలనీ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తూ ఉన్నటువంటి వికలాంగులకు నివాస స్థలాలు ఒకే ప్రదేశంలో మంజూరు చేసి కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇండ్ల ఓబులేసు కోరారు. బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వికలాంగుల పోరాట సమితి సమావేశం నిర్వహించి నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్ మాట్లాడుతూ..గతంలో అనేక సార్లు ఇంటి పట్టాలకు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఇంతవరకు పరిష్క రించలేదని అన్నారు. ఎన్టీఆర్ గృహ పథకాల కింద వికలాంగులను చేర్చి వారికి సొంత ఇండ్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో గతంలో వేసిన గుడిసెలను సైతం కాల్చి వేసి అక్కడ నిండి వికలాంగులను తరిమికొట్టి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు ఇస్తామని రెవిన్యూ అధికారులు చెప్పారు కానీ ఇంతవరకు పరిష్కరించలేదు అన్నారు. రెవెన్యూ ఆఫీసర్లకి సంబంధిత ఆర్డిఓ గారికి సమస్యను విన్నవించాం వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఇంతవరకు పరిష్కారం చూపించటం లేదు కనుక ప్రభుత్వం త్వరగా మా వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఒక వికలాంగుల కాలనీని అనుకూలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు .ప్రభుత్వం తొందరగా నిర్ణయం తీసుకోవాలని లేదంటే వికలాంగుల ఐక్య ఉద్యమం తో పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో వికలాంగుల పోరాట సమితి పట్టణ కమిటీ కార్యదర్శి ముత్యాల రమణయ్య ఉపాధ్యక్షులు ఖాదర్బాషా మరియు సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్లా, సహాయ కార్యదర్శి ప్రసన్నకుమార్ మరియు సభ్యులు కేశవయ్య ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలసపాడులో ఏఐటీయుసి 106వఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్



కలసపాడు మేజర్ న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక కర్షక ప్రజా సంఘాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన చేస్తున్న సంఘం ఏఐటియూసి, కార్మిక సంఘం దేశంలో కార్మికుల హక్కుల కోసం. సంక్షేమం కోసం. ఉద్యోగ భద్రత కోసం. ఏఐటీయూసీ 106 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తుందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి. గుడిమే సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కలసపాడు మండల నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాక మునుపు ఏఐటీయూసీగా ముంబై నగరంలో ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు కార్మికుల కోసం పోరాటం చేసిన కార్మిక సంఘం సిపిఐ అన్నారు. ఎంతోమంది ప్రాణాలు అర్పించి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేవలం నాలుగు కోడ్‌లుగా చట్టాలను రూపొందించిందన్నారు. కార్మికులు చెమట చుక్కలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలన్నిటిని ఒక్కొక్కటి ప్రైవేటీకరణ చేస్తుందని. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ అంటేనే వ్యాపారం అని వ్యాపార సంస్థలు వ్యాపారం చేస్తాయి. తప్ప ప్రజల సంక్షేమం కోసం కనీస వేతనం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చట్టాలు ఉన్నప్పటికీ కనీస వేతనం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసి. కార్మికుల శ్రమ దోపిడీని చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం పాలక ప్రభుత్వం. కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని వారు కోరారు.. నరసయ్య. పేరయ్య. కళావతి ఆదిలక్ష్మి. మా లక్ష్మమ్మ. దొరబాబు. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ ఉద్యోగికి పులివెందుల ఎన్జీజివోస్ సభ్యత్వం



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఎన్జీజిజి వోస్ పులివెందుల అసోసియేషన్ సభ్యుని గా పని చేయుటకు గతం లో అసోసియేషన్ నుంచి తొలగించ బడిన పులివెందుల వైద్య శాఖ ఉద్యోగి. జి. నరేష్, అభ్యర్థన మేరకు కడప జిల్లా ఎన్జీజివోస్ ప్రెసిడెంట్ .శ్రీనివాసులు సభ్యత్వం కల్పించారు. నేడు కడప జిల్లా ఏపీ ఎన్ జి జి వో కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో నరేష్ మాట్లాడుతూ నేను గత 12 సంవత్సరాల నుండి వ్యక్తి గత కారణాల వల్ల సంఘానికి దూరంగా ఉన్నాను. ఎన్జీజివోస్ సంఘము లో పని చెయ్యాలి ఆసక్తితో గత నెలలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కి దరఖాస్తు పెట్టుకోవడం జరిగినది. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నామీద నమ్మకంతో నాకు సభ్యత్వం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు .శ్రీనివాసులు సెక్రెటరీ నిత్యపూజయ్య కి రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ కి ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ కి కృతజ్ఞతలు తెలియజేచున్నాను అని నరేష్ అన్నారు, అలాగే తనకు ఎలాంటి భాధ్యతలు అప్పగించినా అధిష్టానం సూచనల మేరకు నా కర్తవ్యాలను త్రికరణశుద్ధి గా నిరవేరుస్తానని తెలిపారు.

## డిసెంబర్ 4న విజయవాడలో విజయోత్సవ సభ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై 2024 ఆగస్టు 16 మనదేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పు అభినందనీయమని ఏపీ ఎమ్మార్పీఎస్ పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ వర్గం రాష్ట్ర నాయకులు జి మునెయ్య, జిల్లా అధ్యక్షులు తప్పెట శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ కే భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం చలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం శాసనసభ, శాసనమండలిలో 2025 సెప్టెంబర్ 23, 25 తేదీలలో ఎస్సీ వర్గీకరణకు చట్టం చేసి శాశ్వత పరిష్కారం చూపించి మాదిగ ఉపకులాలకుసామాజిక న్యాయం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భముగా 3 దశాబ్దాల మాదిగల మహోద్యమ విజయోత్సవ సభ డిసెంబర్ 4వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సభకు వేలాదిగా తరలి రావాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం పోరాడిన మాదిగ అమర వీరులకు ఈ విజయోత్సవం అంకితమన్నారు. 32 ఏళ్ళుగా మాదిగ దండోరా సుదీర్ఘ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు చెప్పారు. సామాజిక ఉద్యమ కారులకు, ప్రజాస్వామిక వాదులకు, ప్రస్తుత మరియు పూర్వ, మాదిగ ప్రజా ప్రతినిదులకు ఆత్మీయ అభినందనలు ఆహ్వానం, అతిథులకు ఘనసన్మానం ఉంటుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ పేరు పోగు వెంకటేశ్వరరావు వర్గం కడప జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య శ్రీను రాములయ్య సంజీవ్ మునయ్య నారాయణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు కార్యక్రమాలలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కర్నూలులో జరిగినటువంటి వివిధ కార్యక్రమాలలో హజ్ కమిటీ డైరెక్టర్ మెహబూబ్ భాష పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ఆయనకి స్వాగతం పలకగా, కర్నూల్ మున్సిపల్ కార్పొరేటర్లు మరియు టిడిపి ఇన్చార్జిలతో మర్యాద పూర్వక భేటీ అనంతరం ఏపీసిడిసి డైరెక్టర్ మనోజ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో మంత్రివర్యులు టీజీ భరత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## కోటి సంతకాలతో వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటాం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన వైద్య కళాశాల ను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పులివెందుల మున్సిపాలిటీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు వైఎస్ మనోహర్ రెడ్డి సమక్షంలో స్థానిక 19వ వార్డు , 3 వ వార్డ్, 27 వ వార్డు నందు కౌన్సిలర్ లు, నాయకుల ఆధ్వర్యం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేస్తే ఏర్పడే సమస్యల పై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి,రసూల్, స్థానిక కౌన్సిలర్ లు పద్మావతి, రామాంజనమ్మ, రజియా స్థానిక నాయకులు కనక, కుమార్, సురేంద్ర, నాగరాజు కొంగనపల్లి రవి, ఉలిమెల్ల గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, జన, సుదర్శన, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ, సర్దార్ పటేల్ జీవితాలు ఆదర్శం

### చిత్రపటాలకు ఘన నివాళులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వీరి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత, విస్తరణకు ఇందిరాగాంధీ కృషి చేశారని, 16 ఏళ్ల పాటు దేశ ప్రధానిగా ఎనలేని సేవలు చేశారన్నారు. ఆమె పాలనలో బ్యాంక్ ల జాతీయకరణ, రాజాభరణాల రద్దు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు, గరీబీ హఠావో, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి జరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి, త్యాగశీలి అని కొనియాడారు. అలాగే ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత, విస్తరణకు ఎనలని కృషి చేశారన్నారు. 565 స్వదేశీ సంస్థానాలను విలీనం చేసి విశాల భారతావని ఆవిర్భావానికి పునాది వేసిన కార్యశీలుడని, దార్శనికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, రమణ, నాగరాజు, సుబ్బారెడ్డి, బుల్లెట్ రాజా, బద్రి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 590ని ప్రభుత్వం రద్దు చేయాలి

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తులసిరెడ్డి సంతకం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జీఓ 590 ని రద్దు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆయన సంతకం చేశారు. తులసిరెడ్డితో పాటు రామకృష్ణ, రవీంద్రనాథ్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు సంతకం చేశారు. అనంతరం మాట్లాడుతూ వీటి ప్రైవేట్ పరం చేత పేద విద్యార్థులు వైద్య విద్యకు, పేద రోగులు ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు. వైకాపా తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా 590 జీఓ రద్దు చేసే వరకు ఆగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్పిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, నిసార్ బాషా, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, షేక్షావలి, కటిక చంద్ర, మణిగోపాల్ రెడ్డి, హబీబుల్లా, భారతి, సల్మా, ఖాన్, రాజ్ కుమార్, బికారి, బాబా, సుధాకర్, రామాంజనేయరెడ్డి, గణేష్, కమతం రాజా తదితరులు పాల్గొన్నారు.

## భారత ఐక్యత ర్యాలీ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారత ఐక్యతకు కంచుకోటగా నిలిచిన లోహ పురుషుడు సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా, జాతీయ ఐక్యత దినోత్సవం భాగంగా, వెటర్నరీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్@150 ప్రమాణ స్వీకారం మరియు ఐక్యత ర్యాలీ గోపవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ఇందిర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ ఐక్యతకు చేసిన సేవలు, దూరదృష్టి గురించి అవగాహన కలిగించే సందేశం అందించారు. అనంతరం ఐక్యత ర్యాలీ నిర్వహించి గ్రామమంతా పర్యటించి ప్రజల్లో ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ చేసిన ప్రయత్నాలను అభినందించారు. కార్యక్రమం చివర్లో వాలంటీర్లు దేశ ఐక్యత, సమగ్రత, జాతి నిర్మాణం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## ఇమామ్ - మౌజన్‌ల గౌరవవేతనం వెంటనే రిలీజ్ చేయండి

### ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఇమామ్ భాష



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మజీద్ లలో ప్రార్థనలు నిర్వహించు చున్న ఇమామ్ లకు కొద్ది నెలల నుంచి గౌరవ వేతనం అందడం లేదు అలాగే ప్రతిదినం మజీద్లను శుభ్రంగా ఉంచుతూ మజీద్ యొక్క ప్రతి పనిని చేసుకొంటూ రక్షణగా ఉంటున్న మౌజన్ లకు వక్ఫ్ బోర్డ్ తరపున ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం అందక దాదాపు 12 నెలల కావస్తున్నది. వారికి అందాల్సిన గౌరవ వేతనం ఇవ్వకుండా ఉంటే వారి జీవనం ఏవిదంగా సాగించగలరు వారి పిల్లలు వారి కుటుంబం ఈ యొక్క గౌరవ వేతనంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు కావున ప్రభుత్వం వెంటనే ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాలు మంజూరు చేయాలని ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ భాష పేర్కొన్నారు. , ఇమామ్ లకు 10 వేలు మౌజన్ లకు 5 వేలు నేలకు ఇచ్చే గౌరవ వేతనాలు ఇవ్వకపోవడంతో వారి పిల్లలు కుటుంబాలు జీవనము సాగించలేక నానా ఇబ్బందులూ పడుతూ జీవనం సాగిస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 5000 మంది లబ్ధిదారులకు దాదాపు ఒక నెలకు 7 కోట్ల 50 లక్షలు అలా 12 నెలలకు సుమారు 90 కోట్లు ఇవ్వవలసిన వక్ఫ్ బోర్డు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి బాధను అర్థం చేసుకొని వారి యొక్క గౌరవ వేతనం వెంటనే రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అవినీతి రహిత పరిపాలనకే ప్రజల నమ్మకం

### ఎస్‌కే ఆర్ అండ్ ఎస్‌కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమం



**కడప, మేజర్‌న్యూస్ :** ఎస్‌కే ఆర్ అండ్ ఎస్‌కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, కడపలో ఆదివారం వాణిజ్య విద్యార్థినుల కోసం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా పారదర్శకత అవినీతి నిరోధం బాధ్యత పరిపాలన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వి. సలీం బాషా అధ్యక్షత వహించారు, ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత, పారదర్శక, బాధ్యత గల పరిపాలన ఉన్నప్పుడు మాత్రమే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ మార్గంలోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. రాజేష్, ఇండియన్ పోస్టల్ సర్వీస్, కడప మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి అవినీతి నిర్మూలన అత్యవసరమని తెలిపారు, లంచాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగం వంటి అవినీతి రూపాలను అరికట్టేందుకు విజిలెన్స్ కమిషన్లు, సీబీఐ, సీఏజీ వంటి సంస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు, సమాచారం హక్కు చట్టం ద్వారా ప్రజలు అధికారులను ప్రశ్నించే హక్కు పొందారని, ప్రతి అధికారి తన నిర్ణయాలకు, పనితీరుకు బాధ్యత వహించే విధంగా వ్యవస్థ ఉండాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగాధిపతి ఖాజా మొహిద్దీన్, అధ్యాపకులు రాధిక, రాజగోపాల్, అరుణ, రేణుక, సుష్మ తదితరులు పాల్గొన్నారు..

## కొప్పర్తి లో గోడ కూలి మహిళ మృతి, వృద్ధురాలి పరిస్థితి విషమం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి గ్రామ హరింద్ర నగర్‌లో విషాదం చోటుచేసుకుంది మొంథా తూఫాన్ వలన గత మూడు రోజుల భారీ వర్షాల వలన ఇంటి గోడ పూర్తిగా తడిసి ఉండగా దినచర్యలో భాగంగా స్థానికంగా నివసించే కొట్టూరు శివమ్మ (52), భర్త లేట్ బాల సుబ్బయ్య గారి భార్య శుక్రవారం (31.10.2025) ఉదయం 7.30 గంటల సమయంలో తన ఇంట్లో గోడకు ఉంచిన షర్ట్‌లో డబ్బులు తీసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, ప్రమాదవశాత్తు గోడ కూలి ఆమెపై పడింది. ఈ ఘటనలో ఆమెతో పాటు అక్కడ ఉన్న అత్త కొట్టూరు నారాయణమ్మ గాయపడారు.అనంతరం ఇద్దరినీ స్థానికులు వెంటనే కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శివమ్మ ఉదయం 10.57 గంటలకు తీవ్ర గాయాల కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందింది.శివమ్మ అత్త నారాయణమ్మకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కొనసాగుతోంది.ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూ ఆక్రమణల పరిశీలన పారదర్శకంగా జరగాలి

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** 2007 సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన భూ ఆక్రమణలపై విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు పారదర్శకంగా విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ..బ్రహ్మంగారి మఠం మండలంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూకబ్జాలను, భూ ఆక్రమణలను విచారణ చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక మైదుకూరు శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమే. దీనినీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి స్వాగతిస్తుంది. అయితే బ్రహ్మంగారి మఠం మండలంలో ఏదైతే విచారణకు ఆదేశించిన పేర్లలో 70% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలవే అని ఆయన అన్నారు. అయితే ఇందులో దళితుల పేరా భూ ఆక్రమణదారులు ఆక్రమించారా? లేదంటే దళితులే ఇంత చేశారా అనేది అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలో ఎవరైతే బడా రాజకీయ నాయకులు, అగ్రవర్ణ నాయకులు అధిక సంఖ్యలో భూకబ్జాలకు పాల్పడ్డారు. అయితే మండల మొత్తం మీద ప్రతి ఎకరాపై విచారణ జరిపి భూఆక్రమణదారుల్లో బందీగా ఉన్న వంకలు, వాగులు, అసైన్డ్, దేవాదాయ, ఇనాం, ప్రభుత్వ భూములు అన్నీ కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లోని పేదలకు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల సాగుభూమి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూ విచారణకు బద్వేలు ఆర్డీవో ఆరు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక్కో కమిటీని పంపడం జరిగింది. ఆ కమిటీ గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి సర్వే నెంబరును క్షుణ్ణంగా పరిశీలించి ఆక్రమణకు గురైన భూములను స్వాధీనపరుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చేజర్ల రవి, నాగిపోగు రాజన్న, పెద్దలపల్లి మల్లేష్‌లు పాల్గొన్నారు.

## క్యాట్ లో ప్రొద్దుటూరు శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** క్యాట్ మొదటి లెవెల్ పరీక్షల్లో స్థానిక బొల్లవరంలోని శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా 2 లెవెల్ కు 225 మంది ఎంపికైనట్లు విద్యాసంస్థల ఎజిఎం నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 90, ఫిజిక్స్ సబ్జెక్టులో 50, కెమిస్ట్రీ సబ్జెక్టులో 85 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. పటిష్టమైన పాఠ్యప్రణాళిక అత్యంత నైపుణ్యం కలిగిన బోధన, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలసి ఇంతటి ఘనవిజయం సాధించడానికి వీలైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హైందవి, ఐకాన్ ఇన్చార్డ్ సుధాకర్, సి బ్యాచ్ ఇన్చార్డ్ డీన్ వినయ్, ప్రైమరీ ఇన్చార్డ్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## అసాధారణ దార్శనికత, మొక్కవోని ధైర్యానికి నిదర్శనం పటేల్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** అసాధారణ దార్శనికత, మొక్కవోని ధైర్యానికి నిదర్శనం పటేల్ అని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల కళాశాల కరస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్ లో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించారు. స్వతంత్ర భారతదేశంలో,మొదటి కేంద్ర హెూం మంత్రిగా ఉప ప్రధానిగా ఆయన మన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని జాతీయ సమైక్యత దినోత్సవం గా 2014 సంవత్సరం అక్టోబర్ 31 నుండి భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ,వైస్ ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.

## టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గింపును కోరుతూ సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రం నందు టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గింపును పున పరిశీలన చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుందని, నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహా మినాహాయింపు ఇవ్వాలని కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ టి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు మరియు ప్రైవేటు ఉపాధ్యాయులకు ఈ ఫీజు భారమవుతుందని, ఈ ఫీజు విషయాన్ని పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పి. టి. ఎల్. యు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు ?1000 రూపాయలు టెట్ ఫీజు చాలా భారంగా ఉందని, కచ్చితంగా తగ్గించి అందరికీ ఒకే రకంగా 500 రూపాయలు ఫీజుగా ప్రభుత్వం ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు హిందీ ఉపాధ్యాయులు షేక్షావలి బయాలజీ ఉపాధ్యాయులు కే.రామకృష్ణ తెలుగు అధ్యాపకులు డాక్టర్ పి. దస్తగిరి, బాల ఓబులేసు, కేశవ, గాలి నరసింహారెడ్డి, కెపి.ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ నుంచి బ్రహ్మంగారిమఠం మధ్య కొత్త రహదారి పరిశీలన



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీలోని బాలాజీ నగర్ నుంచి బ్రహ్మంగారిమఠం వరకు కొత్త రహదారి నిర్మాణానికి కై డి.ఈ. హరినాథ్ నేతృత్వంలోని ఇంజనీరింగ్ విభాగ బృందం పరిశీలించారు . ఈ కార్యక్రమం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల మాజీ ఎంపీపీ మాలెపాటి సుబ్బారావు, మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి సూచనలతో చేపట్టబడింది.

రేకలకుంట నుంచి బ్రహ్మంగారిమఠానికి వెళ్లాలంటే దాదాపు 40 కిలోమీటర్ల మేర చుట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం దొరకలేదు.స్థానికుల ఆవేదనను గమనించిన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా ముందుకు వచ్చి, నూతన రహదారి నిర్మాణానికి కృషి చేస్తుండడంతో గ్రామస్తులలో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, “ఇకముందు మఠానికి వెళ్లడం సులభం కానుంది” అంటూ సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు. అమరావతి, రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, మోపురి గంగన్న, వెంకటేష్, ఓబిల్ల ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి

**– వీరి సేవలు నిరంతరం గుర్తు చేసుకోవాలి**
**– టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల త్యాగాలను మరవలేనివని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శుక్రవారం అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిఐ టి.నరసింహులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అలాగే పోలీసు అమర వీరులకు జ్ఞాపకార్థం గా సహాయ నిధి కింద రూ. 10 వేలను కన్వీనర్ రామమునిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరి విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వీరులకు జోహార్లు అని అన్నారు. నిరంతరం ప్రజల బద్రత, రక్షణలో పోలీస్ వ్యవస్థ పనితీరు ప్రశంసణీయ అని, వీరి సేవలను నిరంతరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, ఏఎస్సై భాస్కర్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఉపాధ్యాయ సంఘం నేత సంగమేశ్వర రెడ్డి, బిజెపి నాయకులు గాలిహరిప్రసాద్, రామచంద్రారెడ్డి, సుష్మా, జనసేన ఇంఛార్జీ డా.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల ప్రైవేటీకరణతో పేద మధ్యతరగతి విద్యార్థులుకు వైద్య దూరం




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని 27 వ వార్డులో వైకాపా నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలతో వైయస్ మనోహర్ రెడ్డి ముఖాముఖిగా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేర కు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దని, ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పాలనలో మిగతా మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ,కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, నూరు సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణం గారి పల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ



**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు మండలంలోని కృష్ణం గారి పల్లి గ్రామంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తొండూరు మండల ఇన్చార్జి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో కోటి సంతకాల సేకరణ నిర్వహించామని ఆయన అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ భాగంగా కృష్ణం గారి పల్లె కృష్ణం గారి పల్లె గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ నిర్వహించామని ఆయన అన్నారు. వైసిపి నాయకులు సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తూ ‘కోటి సంతకాల సేకరణ’ ఉద్యమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. వైసిపి నాయకులు అంకిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై వైఎస్సార్‌సీపీ ప్రజల మద్దతు కూడగట్టేందుకు ఈ ఉద్యమాన్ని చేపట్టింది. అని ఆయన అన్నారు. అలాగే పేద ప్రజలకు మెరుగైన వైద్య విద్య, అందుబాటులో లేకుండా చేయడమే ఈ ప్రైవేటీకరణ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ఆరోపిస్తోంది. వైద్య విద్య పేదలకు దూరం కావడాన్ని అడ్డుకోవడమే ఈ కోటి సంతకాల సేకరణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వెంకట్రామిరెడ్డి, రమణారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఏలూరు రాజశేఖర్ రెడ్డి,కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.